నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | బుధవారం 1 మే 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

క్యాపిటలిస్టుకు.. కార్మికుడికి మధ్య పోటీ

- గడ్డం కుటుంబం వేలకోట్లు సంపాదించిందే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదు
- ఎంపీగా గెలిపిస్తే కార్మికుల హక్కుల కోసం పోరాడుతా
- బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- శ్రీరాంపూర్ ఆర్కే 6, వర్క్‌షాప్, స్టోర్ టింబర్‌యార్డులో ప్రచారం

శ్రీరాంపూర్ ఆర్కే 6 గనిపై కార్మికులతో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే

శ్రీరాంపూర్, ఏప్రిల్ 30 : శ్రీమంతుడు, క్యాపిటలిస్టుకు.. గని కార్మికుడికి మధ్య పోటీ జరుగుతుందని, ప్రజలు ఏ వైపు ఉంటారో నిర్ణయించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పులు ఈశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6, ఏరియా వర్క్‌షాప్, టింబర్‌యార్డు, స్టోర్‌లో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఇన్‌చార్జి పెట్టం లక్ష్మణ్‌తో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. అనంతరం డిపార్ట్‌మెంట్‌ల వారీగా కార్మికులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్మికులు, మహిళా ఉద్యోగులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 60 ఏళ్లుగా గడ్డం వెంకటస్వామి కుటుంబం వేల కోట్ల ఆస్తులు కూడగట్టుకుని బాగుపడిందే తప్ప.. ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వివేక్ తన సొంత పేపర్, టీవీ, యూట్యూబ్ చానళ్ల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. గనులపై తిరుగుతుంటే కార్మికునిగా పనిచేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయన్నా రు. కారు గుర్తుకు ఓటేసి ఎంపీగా గెలిపిస్తే పా ర్లమెంట్‌లో కార్మికుల హక్కుల కోసం పోరాడుతానని చెప్పారు. సింగరేణిలో 20 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ సర్కారు, కేసీఆర్‌దేనని కొనియాడారు. టీబీజీకేఎస్ కేంద్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు కేతి రెడ్డి సురేందర్‌రెడ్డి, పానగంటి సత్తయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు సుబ్బయ్య, ప్రధా న కార్యదర్శి మేరుగు పవన్, మాజీ సర్పంచులు జగ్గయ్య, రాజేశం, రాజేంద్రపాణి, రాజేశం, టీబీజీకేఎస్ నాయకులు పానగంటి సత్తయ్య, మహిపాల్‌రెడ్డి, గొర్ల సంతోష్, రమేశ్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, హైమద్, జనార్దన్, నాయకులు అన్వేశ్‌రెడ్డి, రఫీఖ్‌ఖాన్, రవిగౌడ్, పెద్దపల్లి రామ య్య, రాజునాయక్, గౌస్, రాజు, ప్రశాంత్, శ్రీనివాస్, వినయ్, రాయలింగు, శంకర్, రమేశ్ పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న ఈశ్వర్, బాల్క సుమన్

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

జైపూర్, ఏప్రిల్ 30: మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని పెద్దపెల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం రాత్రి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి జైపూర్ మండలకేంద్రంలో ప్రచారం నిర్వహించారు.

వివేక్‌ది కుటుంబ పాలన కాదా..?

భీమారం, ఏప్రిల్ 30 : కేసీఆర్‌ది కుటుంబ పాలన అని విమర్శించిన వివేక్.. ఇప్పుడే మని సమాధానం చెబుతాడని, మరి ఆయనది కుటుంబ పాలన కాదా అని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఫైర్ అయ్యారు. మంగళవారం సాయంత్రం భీమారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆవుడం క్రాస్ రోడ్డు నుంచి మొదలుకొని, భీమారం బస్టాండ్ వరకు రోడ్ షో నిర్వహించగా దాదాపు 3 వేల మంది ప్రజలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చిన నాలుగు నెలల్లో ప్రజలకు ఏం చేసిందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు కలగూర రాజ్‌కుమార్, నాయకులు, దాసరి మధునయ్య, శ్రీకాంత్ గౌడ్, వెంకట మేస్త్రీ, ప్రణీత్ గౌడ్, సమ్మయ్య, రాము, రాజేశ్వర్ రెడ్డి, రాజ్‌కుమార్ నాయక్, భూక్య రాజేశ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ జలంపల్లి శ్రీ భూలక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలను నిలదీయండి

- 'హస్తం'లో తిరుగుబాటు మొదలైంది
- ఆ పార్టీ నేతలంతా తిరిగి బీఆర్ఎస్‌లోకి వస్తున్నారు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్
- రామకృష్ణాపూర్‌లో పలువురి చేరిక

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 30 : మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ నేతలను అడుగడుగునా నిలదీయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేర్కొన్నారు. మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆర్నే సతీశ్ తిరిగి బీఆర్ఎస్‌లో చేరగా, ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చెన్నూరు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని నమ్మి చేరుతున్నట్లు ఆర్నే సతీశ్ తెలిపారు. సోమవారం మందమర్రికి చెందిన అడ్వకేట్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంవీ గుణ కూడా చేరినట్లు వారు తెలిపారు. అనంతరం రామకృష్ణాపూర్ పట్టణంలో క్యాతనపల్లి ముఖ్య నాయకులతో బాల్క సుమన్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్‌లో నేతల తిరుగుబాటు మొదలైందని, చెన్నూరు మేనిఫెస్టోను నమ్మి కాంగ్రెస్‌లో చేరిన నాయకులంతా తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. మే 4న మంచిర్యాల పట్టణంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, సీనియర్ నాయకులు రాజారమేశ్‌బాబు, రామిడి కుమార్, సత్యనారాయణ, కౌన్సిలర్లు మల్ల య్య, జాడి శ్రీనివాస్, సంపత్, ఓదెలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతాం : 5వ వార్డు అమరవాది వార్డు ప్రజలు

అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు ఏ ఒక్క హామీ నెరవేర్చింది లేదని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 5వ వార్డు అమరవాది ప్రజలు స్పష్టం చేశారు. మంగళవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ 5వ వార్డు అమరవాది మహిళలు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారితో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, ఇక కాంగ్రెస్‌ను నమ్మేది లేదని తెగేసి చెప్పారు. అనంతరం 22 వార్డులో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, పట్టణ ఇన్‌చార్జి సమ్మయ్య, నాయకులు రాజారమేశ్‌బాబు, వార్డు కౌన్సిలర్లు మహేశ్, శ్రీనివాస్, రేవెల్లి ఓదెలు, నాయకులు చిట్టవేని లింగయ్య, పోశం, కుమార్ పాల్గొన్నారు.

మహిళలతో సమావేశం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య
- బెల్లంపల్లిలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం

బెల్లంపల్లి, ఏప్రిల్ 30 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మే 4న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే రోడ్‌షోకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్య లో తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఏఎంసీ ఏరియాలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాబోయే ఎంపీ ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశా రు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు గోసిక రమేశ్, అశోక్‌గౌడ్, రాజనాల కమల, షేక్ ఆస్మా, గురుండ్ల లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు సాజిద్, వాజిద్, ఏలూరి వెంకటేశ్ పాల్గొన్నారు.

బాలికలే టాప్



- 'పది' ఫలితాల్లో మెరిసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా..
- రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా నంబర్ వన్ స్థానం
- గతేడాది శత శాతం ఉత్తీర్ణత.. ఈ యేడాది 99.05 శాతం..
- 188 మందికి 10 జీపీఏ.. 71 బడుల్లో శత శాతం ఉత్తీర్ణత..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఫలితాలు

జిల్లా	హాజరైన విద్యార్థులు	బాలుర ఉత్తీర్ణత	బాలికల ఉత్తీర్ణత	ఉత్తీర్ణత శాతం
నిర్మల్	8,908	4,246	4,577	99.05
ఆదిలాబాద్	10,374	4,744	4,897	92.93
మంచిర్యాల	9,283	4,338	4,241	92.42
ఆసిఫాబాద్	6,393	2,366	2,959	83.29

మంచిర్యాల, ఏప్రిల్ 30(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పదో తరగతి ఫలితాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మెరిసింది. చదువుల తల్లి బాసర సరస్వతీ కొలువుదీరిన నిర్మల్ జిల్లా గతేడాది మాదిరిగానే ఈ యేడాది అత్యధిక ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. గతేడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ఈ సంవత్సరం 99.05 శాతంతో టాప్‌లో నిలిచింది. ఆదిలాబాద్ జిల్లా 17, మంచిర్యాల 20, కుమ్రం భీం ఆసిఫాబాద్ 31వ స్థానంలో నిలిచాయి. నిర్మల్ జిల్లాలో 8,908 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో బాలురు 4,246 (98.74 శాతం), బాలికలు 4,577(99.33 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో 85 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఆదిలాబాద్ జిల్లాలో 10,374 మంది పరీక్ష రాయగా.. బాలురు 4,744(91.60 శాతం), బాలికలు 4,897(94.26 శాతం) పాస్ అయ్యారు. మంచిర్యాల జిల్లాలో 9,283 మంది ఎగ్జామ్ రాయగా.. బాలురు 4,338(91.36 శాతం), బాలికలు 4,241(93.52శాతం) మంది అర్హత సాధించగా 704 మంది పరీక్షల్లో తప్పారు. ఇక ఆసిఫాబాద్ జిల్లాలో కింది నుంచి మూడో స్థానంలో నిలిచింది. 6,393 మంది పరీక్షలు రాస్తే బాలురు 2,366(78.66 శాతం), బాలికలు 2,959(87.42 శాతం) పాస్ అవ్వగా.. 1,068 మంది ఫెయిల్ అయ్యారు. నాలుగు జిల్లాల్లోనూ అమ్మాయిలే సత్తా చాటారు. అబ్బాల కంటే అధిక ఉత్తీర్ణత సాధించారు.

188 మందికి 10 జీపీఏ.. 71 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత..

మంచిర్యాల జిల్లాలో 188 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. స్థానిక సంస్థల స్కూల్స్‌లో ముగ్గురు, మహాత్మా జ్యోతిబా పూలే స్కూల్స్‌లో 10 మంది, ప్రైవేటు పాఠశాలల్లో 160 మంది, మైనార్టీ రెసిడెన్షియల్స్‌లో ఒక్కరు, మోడల్ స్కూల్స్‌లో ఐదుగురు, రెసిడెన్షియల్ బడుల్లో ఒక్కరు, సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో ఎనిమిది మంది 10 జీపీఏ సాధించారు. జిల్లావ్యాప్తంగా 71 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. స్థానిక సంస్థల స్కూల్స్ 21, మహాత్మా జ్యోతిబా పూలే బడులు ఐదు, ప్రైవేటు పాఠశాలలు 29, మైనార్టీ రెసిడెన్షియల్స్ రెండు, మోడల్ స్కూల్స్ రెండు, రెసిడెన్షియల్ ఒకటి, కేజీబీవీలు మూడు, ఎయిడెట్ ఒకటి, ఆశ్రమ ఉన్నత పాఠశాలలు నాలుగు, వెల్ఫేర్ స్కూల్స్ మూడు చొప్పున 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

సిర్పూర్ నియోజకవర్గంలో జోరుగా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

సమావేశంలో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

ఇంటింటా ప్రచారం.. గెలుపే ధ్యేయం

- ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు విజయమే లక్ష్యంగా ముందుకు..
- ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం
- పల్లె పల్లెనా విశేష స్పందన

కుమ్రం భీం ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తున్నది. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు విజయం కోసం సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఊరూరా తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూనే కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతున్నారు.

పల్లె పల్లెనా విశేష స్పందన

జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని 15 మండలాల్లో బీఆర్ఎస్ కార్యాలయాలను ప్రారంభించి ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించారు. పల్లెపల్లెనా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుండగా, ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నది. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. కేసీఆర్ పాలన బాగుండేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అష్టకష్టాలు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపిస్తామని ప్రజలు స్వచ్ఛందంగా చెబుతుండడంతో నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం కనిపిస్తున్నది.

అటు దండె విఠల్.. ఇటు కోవ లక్ష్మి..

సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగుతున్నది.నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా కమిటీలు, కార్యకర్తలతో నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ పార్టీ గెలుపుకోసం చేయాల్సిన అంశాల గురించి చర్చిస్తున్నారు. గ్రామాల వారీగా ఎప్పటికప్పుడు పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుంటున్నారు. బీఆర్ఎస్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరిస్తూనే.. కాంగ్రెస్ సర్కారు వైఫల్యాల గురించి ప్రజలకు వివరించాలని చెబుతున్నారు. ఏదేమైనా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తామంటూ గ్రామాల్లో తీర్మానాలు చేస్తున్నారు.

ఆసిఫాబాద్ : నిర్మానుష్యంగా ప్రధాన రహదారి

భానుడి ప్రతాపానికి తట్టుకోలేక చెట్టు కింద సేదతీరుతున్న ఆవులు

భగభగలతో ఉక్కిరిబిక్కిరి

- జిల్లాలో దంచి కొట్టిన ఎండ
- గరిష్ఠంగా 44.8 డిగ్రీలు నమోదు
- ఉక్కపోతతో సతమతమైన ప్రజలు

జిల్లాలో ఎండలు భగభగమండుతున్నాయి. మంగళ వారం ఉదయం పడింటి నుంచే భానుడు ఉగ్రరూపం దాల్చగా, గరిష్ఠంగా 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాలేదు. మధ్యాహ్నం రోడ్లు, మార్కెట్లు నిర్మానుష్యంగా మారాయి. సాయంత్రం పడింటి దాకా ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఏసీలు, కూలర్లు విపరీతంగా వాడారు. శీతలపానీయాలతో పాటు తాటి ముంజలవంటివి తీసుకొని ఉపశమనం పొందారు. సూర్యుడి ప్రతాపానికి మూగజీవాలు సైతం అల్లాడుతున్నాయి. మధ్యాహ్నం వేళ చెట్ల నీడన సేదతీరుతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే.. ముందు ఎండలు ఎలా ఉంటాయోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తలనొప్పి, కండరాలు పట్టేయడం, వికారం, కళ్లుతిగడం, వాంతులు చేసుకోవడంవంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

- ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 30

జెల్లా ఆర్యన్, జీపీఏ 10 | శివ రాజేశ్ జీపీఏ 10 | తన్వీన్ సదాఫ్ జీపీఏ 10

పది ఫలితాల్లో 'క్రిష్ణవేణి టాలెంట్'

కాగజ్‌నగర్, ఏప్రిల్ 30: కాగజనగర్ పట్టణంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. 56 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 54 మంది ఉత్తీర్ణత సాధించారు. 18 మంది విద్యార్థులు 9 నుంచి 10 జీపీఏ సాధించారు. జేల్లా ఆర్యాన్, శివ రాజేశ్, తన్వీన్ సదాఫ్‌తో పాటు మరికొందరు 10 జీపీఏ సాధించారు. స్కూల్ కరెస్పాండెంట్ సురవర్ధన్ విద్యార్థులను అభినందించారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.

హర్షనావేందర్ | మైత్రి | సాయివిలేఖ

మిమ్స్ ప్లేస్కూల్ ప్రభంజనం

నస్పూర్, ఏప్రిల్ 30 : మంచిర్యాలలోని మిమ్స్ ప్లే అండ్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. హర్షనావేందర్, వైష్ణవి, మైత్రి, హాసిక, సాయివిలేఖ, జస్విత, 10 జీపీఏ సాధించగా, ఏడుగురు విద్యార్థులు 9.8 జీపీఏ, నలుగురు విద్యార్థులు 9.7 జీపీఏ సాధించినట్లు కరస్పాండెంట్ శ్రీనివాసరాజు, డైరెక్టర్లు ఉపేందర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, విజయ్‌కుమార్ తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు సంగీత, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

హాసిక | జశ్విత | వైష్ణవి